E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

16 - 04-2025 బుధవారం | పేజీలు–6 | హైదరాబాద్ | ekaburu.com




2లో

**గ్రూప్-1 నియామక ప్రక్రియపై ఆరోపణలను ఖండించిన టీజీపీఎస్సీ**



## ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు

# గీత దాటితే ఊరుకునేది లేదు

- పార్టీ శ్రేణులకు హెచ్చరికలు – వ్యతిరేకంగా మాట్లాడితే చర్యలు తప్పవు
- సన్నబియ్యం, ఇళ్ల పథకాలపై దృష్టి – తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా చర్చనీయాంశం
- బీజేపీ బీఆర్ఎస్ విష ప్రచారం – కేంద్రంపై సీఎం తీవ్ర విమర్శలు

**ఈ కబురు:**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో సీరియస్ అయ్యారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శంషాబాద్ లోని నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో సీఎం పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ముందు మాట్లాడారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని తెలిపారు.

ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు : మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠాన నిర్ణయమే ఫైనల్ అంటూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగంలేదన్నారు. జనంలోకి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి 2లో

**సీఎం రేవంత్‌రెడ్డికి తప్పిన ప్రమాదం** 2లో



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభవార్త..

**ఈ కబురు:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించే ప్రక్రియ ప్రారంభమైంది. పథకం యొక్క మొదటి దశలో భాగంగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క లబ్ధిదారునికి మొదటి విడతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు.

**ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు విడుదల**
రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. సొంతింటి కలను సాకారం చేయాలనుకుంటున్న పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా తీపి కబురు చెప్పింది. ప్రతిష్ఠాత్మకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద తొలి దశ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం (ఏప్రిల్ 15) రోజు ఘనంగా ప్రారంభించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు తరువాయి 3లో

**సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్ పై హైకోర్టులో విచారణ** 3లో



**కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు.. అందుబాటులోకి ప్రత్యేక యాప్** 3లో



**ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం : ఐఎండీ** 2లో



## తెలంగాణలో అడవులపైకి బుల్డోజర్లు తోలుతున్నారు

**కాంగ్రెస్ అంటే విశ్వాసఘాతుకమని, భాజపా అంటే సత్యానికి ప్రతీక అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి.. అడవులపైకి బుల్డోజర్‌లను తోలడంలో నిమగ్నమైందని ఆరోపించారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను మరిచింది కర్ణాటక, హిమాచల్‌లలోనూ ఆ పార్టీ ప్రభుత్వాల తీరు అలాగే ఉందికాంగ్రెస్ అంటే విశ్వాసఘాతుకం... భాజపా అంటే సత్యానికి ప్రతీక ప్రధాని నరేంద్ర మోదీ**



2లో



## నేషనల్ హెరాల్డ్ కేసు.. చార్‌జ్‌షీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ పేర్లు

**ఈ కబురు,ఢిల్లీ:**
నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఈడీ భారీ షాకిచ్చింది. వీరిద్దరి పేర్లను ఈడీ తన చార్‌జ్‌షీట్‌లో పేర్కొంది. ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు నోటీసులిచ్చిన ఈడీ.. తాజాగా సోనియా, రాహుల్ పేర్లను చార్‌జ్‌షీట్‌లో పొందుపరిచింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ నమోదు చేసిన ఛార్జ్‌షీట్‌పై ఈనెల 25వ తేదీన రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరుగనుంది. కాగా, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) కేసులో రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది 2లో



## రేవంత్ సర్కార్‌ను కూలిస్తే బీజేపీకి ఏం లాభం?: కిషన్‌రెడ్డి

**ఈ కబురు, హైదరాబాద్:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందన్నారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొడితే బీజేపీకి వచ్చే లాభం ఏంటని ఆయన ప్రశ్నించారు. తొందరపడి తెలంగాణలో ప్రభుత్వాన్ని కూలగొట్టమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. ప్రభుత్వానికి ఐదేళ్లు సమయం ఉంది. ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి గుజరాత్ వ్యాపారులకు పని లేదా? వ్యాపారులు వాళ్ళ వ్యాపారాలు వాళ్ళు చేసుకుంటున్నారు అని వ్యాఖ్యానించారు. తాజాగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టే ఉద్దేశ్యం మాకు లేదు. దీంతో, బీజేపీకి వచ్చే లాభమేమీ లేదు. కాంగ్రెస్ తరువాయి 2లో

# మహిళల అభివృద్ధి

## మా ప్రభుత్వ లక్ష్యం : డిప్యూటీ సీఎం




**"మహిళలను కోటీశ్వరులు చేయడం మా లక్ష్యం భద్రత, ఆర్థిక అవకాశాల కలయికే నిజమైన సాధికారత – హెచ్‌ఎస్సీ & పోలీస్ శాఖ భాగస్వామ్యం**

**ఈ కబురు, ఖైరతాబాద్ :**
హైదరాబాద్ తాజ్ బంజారా హోటల్లో హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ సమ్మిట్ 2.0 - 2025 కార్యక్రమాన్ని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత కోసమే స్త్రీ సమ్మిట్ నిర్వహిస్తున్నామని అన్నారు. మార్చి 8 (అంతర్జాతీయ మహిళా దినోత్సవం), ఏప్రిల్ 14 (డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి) తేదీలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొన్నారు. అంబేద్కర్ మహిళలకు అనేక హక్కులు కల్పించారని, మహిళలను శక్తిగా, దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి మన దేశానికి ఉందని తెలిపారు. మహిళల హక్కుల కోసం పార్లమెంట్‌లో అనేక బిల్లులు రూపొందించబడ్డాయని, ఈ దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా సంవత్సరానికి రూ. 21,000 కోట్లు విలువైన వడ్డీ లేని రుణాలు మహిళలకు అందుతుండటం విశేషమని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనేది మా ప్రభుత్వ లక్ష్యమని అని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మహిళలను భాగస్వామ్యం చేస్తున్నామని, 1000 మెగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ ఉత్పత్తికి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ తో కలిసి ప్రభుత్వం తరువాయి 2లో

### రాజకీయ సంస్థగా పరిగణిస్తాం..

## 'హార్వర్డ్'కు ట్రంప్ హెచ్చరిక

**ఈ కబురు:** ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ కి అందించే ఫెడరల్ నిధులను స్తంభింపజేయాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హార్వర్డ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కన్నెర్ర చేశారు. రాజకీయ, సైద్ధాంతిక, ఉగ్రవాద ప్రేరేపిత వైఖరిని ఇలాగే కొనసాగిస్తే.. పన్ను మినహాయింపు హోదా కోల్పోవచ్చని 'ట్రూత్ సోషల్' వేదికగా స్పష్టం చేశారు. అదేవిధంగా యూనివర్సిటీని ఓ రాజకీయ సంస్థగా పరిగణించి పన్ను విధిస్తామని హెచ్చరించారు. ప్రజాప్రయోజనాలను ఉద్దేశించి పనిచేయడంపైనే పన్ను మినహాయింపు హోదా ఆధారపడి ఉంటుందన్నారు. విశ్వవిద్యాలయ తరువాయి 3లో





## ముందస్తు బెయిలిస్తే విచారణకు వస్తా'..

**హైదరాబాద్,ఈ కబురు:**
తెలంగాణ హైకోర్టులో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరిగింది. విచారణలో భాగంగా తనకు ముందుస్తు బెయిల్ ఇవ్వాలని మాజీ పోలీస్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు కోరారు. ముందస్తు బెయిల్ ఇస్తే వారంలోపు విచారణకొస్తామని చెప్పారు. ప్రభాకర్ రావు తరుపున ఆయన లాయర్ నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. అయితే, ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ రద్దైతే ఇండియాకు ఎలా తిరిగొస్తారని ప్రభుత్వ లాయర్ సిథార్థ లూథ్రా ప్రశ్నించారు. ఇరు పక్షాల వాదనలు విన్నకోర్టు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ఈనెల 25కు వాయిదా వేసింది




## బోయింగ్ విమానాల డెలివరీలు తీసుకోవద్దు: చైనా ఆదేశాలు

**ఈ కబురు:** అమెరికా చైనా వాణిజ్య యుద్ధం రోజురోజుకు తీవ్రమవుతోంది. ఇప్పటికే బీజింగ్ అరుదైన ఖనిజాలు, మాగ్నెట్‌ల ఎగుమతులను నిలిపివేసి వాషింగ్టన్‌ను దెబ్బకొట్టగా.. తాజాగా మరో షాక్ ఇచ్చింది. అమెరికా వైమానిక రంగ దిగ్గజమైన బోయింగ్ నుంచి 2లో

## గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు



**గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు.**

**ఈ కబురు,హైదరాబాద్:**
గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు 2లో

# సీఎం రేవంత్‌రెడ్డికి తప్పిన ప్రమాదం

**ఈ కబురు;** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి త్రుటిలో ప్రమాదం తప్పింది. నోవాటెల్ హోటల్‌లో సమావేశం పూర్తయిన తర్వాత హోటల్‌లో కిందకు వస్తుండగా.. సీఎం ఎక్కిన లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో లిఫ్ట్ మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తు కంటే లోపలికి దిగిపోయింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది లిఫ్ట్‌ను ఓపెన్ చేసి వేరే లిఫ్ట్‌లో సీఎంను కిందకు పంపించారు



## ఈ ఏడాది సాధారణం కంటే
# అధిక వర్షపాతం: ఐఎండీ

**ఈ ఏడాది రుతుపవన కాలంలో సాధారణం నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది.**

**ఈ కబురు,ఢిల్లీ:**
దేశానికి ఈ ఏడాది రుతుపవన కాలం ఆశాజనకంగా కనిపిస్తోంది. భారత్‌లో సాధారణం కన్నా అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం రంగం వాటా 18 శాతం ఉన్నందున.. ఇది రైతులకు శుభవార్త అని నిపుణులు అంటున్నారు.
''జూన్ నుంచి సెప్టెంబరు వరకు దేశంలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దీర్ఘకాలిక సగటు 87 సెంటీ మీటర్లుగా ఉండగా.. ఈసారి అంతకన్నా ఎక్కువ వర్షపాతం నమోదవుతుంది'' అని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మొహపాత్ర వెల్లడించారు. ఈ సారి ఎల్‌నినో లాంటి పరిస్థితి ఏర్పడే అవకాశం లేదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ కూడా ఇటీవల తన నివేదికను విడుదల చేసింది.

**శిశువుల అక్రమ రవాణా జరిగితే ఆస్పత్రి లైసెన్స్ రద్దు: సుప్రీం**
రాబోయే 'నైరుతి' సీజన్‌లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. మార్చి వరకు వాతావరణ పరిస్థితులు, పలు అంశాలను విశ్లేషించిన తర్వాత ఈ విషయాన్ని వెల్లడించింది. జూన్ నుంచి సెప్టెంబరు మధ్యకాలంలో దేశంలో సగటున 868.6 మి.మీ వర్షం కురుస్తుందని అంచనా వేస్తోంది. నైరుతి సీజన్ నెమ్మదిగా ప్రారంభమైనా మధ్యలో వర్షాలు వేగం పుంజుకోనున్నాయని పేర్కొంది. పశ్చిమ, దక్షిణ భారతదేశంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

# తెలంగాణలో అడవులపైకి బుల్డోజర్లు తోలుతున్నారు

**ఈ కబురు, ఢిల్లీ:**
కాంగ్రెస్ అంటే విశ్వాసఘాతుకమని, భాజపా అంటే సత్యానికి ప్రతీక అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచిపోయి.. అడవులపైకి బుల్డోజర్‌లను తోలడంలో నిమగ్నమైందని ఆరోపించారు. సోమవారం హరియాణాలోని యమునానగర్‌లో వివిధ అభివృద్ధి పనులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ''హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో భాజపా ప్రభుత్వం నిమగ్నమైంది. కానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు మాత్రం ప్రజా విశ్వాసఘాతుకానికి పాల్పడుతున్నాయి. తెలంగాణలో ప్రకృతికి నష్టం కలిగిస్తున్నారు. జంతువులను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఇదే కాంగ్రెస్ పనిచేసే తీరు. మేం హరియాణాలో చెత్త నుంచి సంపద సృష్టిస్తోంటే.. తెలంగాణలో వాళ్లు దట్టంగా పెరిగిన అడవులను కూకటివేళ్లతో పెకళిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలన్నీ స్తంభించిపోయాయి. కర్ణాటకలో ప్రతిదీ ఖరీదైపోయింది. అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వస్తువుపైనా పన్ను పెంచినట్లు సామాజిక మాధ్యమాల్లో చూశాను. కర్ణాటకను కాంగ్రెస్ అవినీతిలో నంబర్ వన్ చేసిందని ముఖ్యమంత్రి సన్నిహితులే ప్రకటించారు. ప్రజల ముందు రెండు ప్రభుత్వ నమూనాలు ఉన్నాయి. ఒకవైపు కాంగ్రెస్ నమూనా... అది మొత్తం అబద్ధమే అని నిరూపితమైంది. ఆ పార్టీ నేతల ఆలోచనంతా కేవలం కుర్చీ గురించే. మరోవైపు భాజపా నమూనా... ఇది సత్యం ఆధారంగా, అంబేడ్కర్ చూపిన దిశలో నడుస్తోంది. రాజ్యాంగానికి సర్వోన్నత గౌరవం ఇస్తూ ముందుకు సాగుతోంది. అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తోంది'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# రేవంత్ సర్కార్‌ను కూలిస్తే బీజేపీకి ఏం లాభం?: కిషన్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంది. అది అందరికీ తెలుసు. వచ్చే ఎన్నికల్లో గెలుపు బీజేపీదే. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై ఎటువంటి తొందర లేదు. త్వరలో కొత్త అధ్యక్షుడి నియామకం జరుగుతుంది. భూములు అమ్మకం, మద్యం అమ్మకం, అప్పులు తేవడంలో తెలంగాణను నంబర్ వన్‌గా మార్చారు.

అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టీ ఇలా చెట్లు నరికిన ఘటనలు దేశంలో తెలంగాణలో తప్ప ఎక్కడ జరగలేదు. హెచ్‌సీయూలో చెట్లు కొట్టిన వీడియో పోస్టుపై కేసు పెడితే పెట్టుకోండి. భావితరాలకు ల్యాండ్ కాపాడాల్సిన బాధ్యత మనపైన ఉంది. భూములు అమ్మకం ద్వారానే ప్రభుత్వం నడపాలని అనుకోవద్దు. రేవంత్ ఏ బ్రాండ్ అనేది వచ్చే ఎన్నికల్లో తేలుతుంది. నేషనలిజమే నా బ్రాండ్. ప్రాజెక్ట్ పూర్తి కాకుండా ఎస్ఎల్‌బీసీపై నేషనల్ డ్యాం సెక్యూరిటీ అథారిటీకి ఎలా ఫిర్యాదు చేస్తాం?. సింగరేణి కార్మికులకు ఐటీ పన్నులు మేం అధికారంలోకి వస్తే రియింబర్స్ చేస్తాం. సింగరేణి కార్మికులు ప్రాణాలకు తెగించి పనిచేస్తారు. వాళ్లది వైట్ కాలర్ జాబ్ కాదు.

**ప్రభుత్వాన్ని కూలగొడితే బీజేపీకి లాభం ఎంటి?: కిషన్ రెడ్డి సన్నబియ్యంపై..**

ఏ రాష్ట్రంలోనైనా ఆ రాష్ట్ర ప్రజల అవసరానికి అనుగుణంగా ఇస్తాం. కొన్ని రాష్ట్రాల్లో గోధుమలు కూడా సరఫరా చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కోటా కాకుండా ప్రతీ లబ్ధిదారుడికి అదనంగా ఐదు కేజీల సన్న బియ్యం ఇచ్చి చూపించాలి. దొడ్డు బియ్యం పైసలతోనే సన్న బియ్యం ఇస్తున్నారు. దీంట్లో కొత్తగా ఏముంది? అని ప్రశ్నించారు.

పార్లమెంట్ ఎన్నికలలో తమిళనాడులో నష్టపోయామని.. అక్కడ పొత్తుకు వెళ్లాం. య అధ్యక్షుడిగా నా పేరు ప్రచారంపై అటువంటి ప్రస్తావనే లేదు. దక్షిణాదికి లోక్ సభ సీట్లు తగ్గుతాయనేది గాలి ప్రచారం మాత్రమే. అన్యాయంగా వక్ఫ్ పేరుతో ఆక్రమించిన భూముల కోసమే కొంతమంది ఆందోళనలు చేస్తున్నారు. ఎంఐఎం నేతలు, అక్రమంగా లబ్ది పొందిన వారే ఆందోళనల్లో ఉన్నారు. ఏ ఒక్క సామాన్య, పేద ముస్లిం కూడా ఆందోళన చేయడం లేదు. వక్ఫ్ సవరణ చట్టం మీద భూబకాసురులు ఉద్యమం చేస్తున్నారు. ముస్లిం ప్రార్థన మందిరాలను, వక్ఫ్‌కు సంబంధం లేదు' అని అన్నారు.

# ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు
# గీత దాటితే ఊరుకునేది లేదు

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచాలన్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

**సన్నబియ్యం పథకం ఒక అద్భుతం : ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ**
పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమస్యలకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని సీఎం పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమని ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకమని సీఎం వివరించారు. భూ భారతిని రైతులకు చేరవేయాలన్నారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆదర్శంగా నిలిచిందని క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకే అందాలని దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**వారికి శాశ్వత పరిష్కారం చూపాం : కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా**



పకడ్బందీగా పరిష్కరించామన్న సీఎం విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని ఇది ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని వెల్లడించారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.

**విష ప్రచారం చేస్తున్నారు : హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్**
ఇంటలిజెన్స్‌తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందని, ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందని మనం ఎంత మంచి చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదన్నారు. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు.

**తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోంది : మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక**
నివేదిక తయారు చేసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. నిన్న మొన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారన్నారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి ,బిక్కిరి అవుతున్నారని తెలిపారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు రాయబోతోందన్నారు.
**దేశంలో తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోందని తెలిపారు. అందుకే తెలంగాణలో**
కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయన్నారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సన్న బియ్యం మన పథకం మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు.. చార్జ్‌షీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ పేర్లు

మొదటి పేజి తరువాయి

పనిచేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా శక్తి క్యాంటీన్స్, ఆర్టీసీతో కలిసి మహిళలు భాగస్వామ్యం అవడం, స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు వంటి పలు చర్యల ద్వారా మహిళలు తమ పాదాల పై నిలబడేందుకు అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఆయన "మా సీఎం మాటను తెలియజేస్తున్నాని.. తెలంగాణ ప్రభుత్వం మహిళలను సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పూర్తిగా కట్టుబడి ఉంది" అని తెలిపారు.

ఈ సందర్భంగా సీపీ సివి ఆనంద మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యం ఆధారంగా ప్రజల కోసం పనిచేసే వేదిక (హెచ్సిఎస్సి) అని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రైవేట్ కంపెనీల సహకారం తీసుకుంటున్నామని.. కంపెనీల యజమానులు, సీఈఓలు (హెచ్సిఎస్సి) లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాట్లు తెలిపారు. అలాగే.. మహిళల భద్రత కోసం సిటీ పోలీస్ (హెచ్సిఎస్సి) కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని.. గర్ల్ చైల్డ్ రేషియో ప్రస్తుతం 942గా ఉందని తెలిపారు. ఎక్కడెక్కడ ఈవెంట్లు జరుగుతున్నా, అక్కడ షీ టీమ్స్ అప్రమత్తంగా ఉన్నాయన్నారు. గత ఏడాది మహిళల పై, చిన్నారుల పై నేరాలకు పాల్పడిన అనేక మంది నిందితులను జైలుకు పంపించామని తెలిపారు. హైదరాబాద్ పోలీసు పరిధిలో ఏడు ఉమెన్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశామని, రాత్రి వేళల్లో కూడా ఉమెన్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నారన్నారు. మహిళలు భయపడకుండా జీవించేందుకు అనువైన వాతావరణం కల్పించడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు.




# గ్రూప్–1 నియామక ప్రక్రియపై ఆరోపణలను ఖండించిన టీజీపీఎస్సీ

**గ్రూప్-1 నియామక ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలను టీజీపీఎస్సీ ఖండించింది.**

**ఈ కబురు,హైదరాబాద్:**
గ్రూప్1 నియామక ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు వచ్చిన ఆరోపణలను టీజీపీఎస్సీ ఖండించింది. పోటీ పరీక్షల్లో చాలా మందికి ఒకేలా మార్కులు రావడం సహజమేనని, గ్రూప్1 మెయిన్స్ మూల్యాంకనం ప్రొటోకాల్ ప్రకారమే జరిగిందని తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ''రీకౌంటింగ్ తర్వాత మార్కులు తగ్గాయని ఓ అభ్యర్థి తప్పుడు ఫిర్యాదు చేశారు. ఆ అభ్యర్థికి నోటీసు ఇచ్చాం. ర్యాంకురాని కొందరు అభ్యర్థులు, కొన్ని కోచింగ్ సెంటర్లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. నియామక పరీక్షపై వస్తున్న ఆరోపణలను అభ్యర్థులు నమ్మొద్దు'' అని టీజీపీఎస్సీ ప్రకటనలో పేర్కొంది.

# మహిళల అభివృద్ధి
## మా ప్రభుత్వ లక్ష్యం : డిప్యూటీ సీఎం



మొదటి పేజి తరువాయి.

ఏజెఎల్, యంగ్ ఇండియన్‌పై మనీ లాండరింగ్ కేసులో ఈడీ ఈ చర్యలకు ఉపక్రమించింది. ఏజెఎల్.. నేషనల్ హెరాల్డ్ న్యూస్ ప్లాట్‌ఫారం (వార్తాపత్రిక, వెబ్ పోర్టల్)నకు ప్రచురణకర్తగా యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యవహరిస్తోంది.

కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ యంగ్ ఇండియన్‌లో 38 శాతం వాటాలతో అధిక వాటాదారులుగా ఉన్నారు. ఈడీ తన దర్యాప్తులో.. యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఉద్దేశపూర్వకంగా ప్రయోజనం చేకూర్చేదిగా పనిచేసిందని ఆరోపించింది.

సంస్థ విలువను గణనీయంగా తక్కువగా అంచనా వేసి , రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను ఏజెఎల్ సేకరించిందని ఈడీ గుర్తించింది. రూ. 18 కోట్ల వరకు బోగస్ దానాలు, రూ. 38 కోట్ల వరకు బోగస్ అడ్వాన్స్ అద్దె, రూ. 29 కోట్ల వరకు బోగస్ ప్రకటనల రూపంలో అక్రమంగా రాబడిని సంపాదించుకునేందుకు యంగ్ ఇండియన్ ప్రయత్నించిందని ఈడీ చెబుతోంది. ఈ క్రమంలోనే రూ. 661 కోట్ల ఏజెఎల్ ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు ఈడీ నోటీసులిచ్చింది.

ఈడీ కార్యాలయాల వద్ద ధర్నాకు ఏఐసీసీ పిలుపు నేషనల్ హెరాల్డ్ కేసు చార్జి షీట్ లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ పేర్లు చేర్చడంపై కాంగ్రెస్ పార్టీ నిరసనకు సిద్ధమైంది. రేపు (బుధవారం) ఈడి కార్యాలయాలవద్ద ధర్నాకు ఏఐసీసీ పిలుపునిచ్చింది. కేంద్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందిన, ప్రతిపక్షాలపై ఇది నేరుగా చేస్తున్న దాడిగా అభివర్ణించింది. ప్రతీకార రాజకీయాలకు ఇది పరాకాష్టని,ఈ అంశంపై తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. ''''

# బోయింగ్ విమానాల డెలివరీలు తీసుకోవద్దు: చైనా ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

ఎటువంటి డెలివరీలు స్వీకరించవద్దని స్వదేశీ విమానయాన సంస్థలను ఆదేశించింది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ కథనంలో వెల్లడించింది. అదే సమయంలో వైమానిక రంగంలో వినియోగించే విడిభాగాలను అమెరికా నుంచి కొనుగోళ్లు చేయవద్దని సూచించింది.

అమెరికా వస్తువులపై 125 సుంకాలను విధిస్తూ ఇటీవల ఓ ప్రకటన చేసింది. ఈ నేపథ్యంలో ఆ దేశం నుంచి విమానాల విడిభాగాలను దిగుమతి చేసుకోవద్దని పలు సంస్థలకు సూచించింది. ఈ నిర్ణయంతో బోయింగ్ విమానాల నిర్వహణ కూడా చైనా సంస్థలకు భారంగా మారనుంది. అదే సమయంలో ఇప్పటికే బోయింగ్ నుంచి విమానాలను లీజుకు తీసుకొని నిర్వహిస్తున్న సంస్థలను ఆదుకొనే దిశగా చైనా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

చైనాఅమెరికా వాణిజ్య యుద్ధం దెబ్బకు బోయింగ్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికే ఆ సంస్థ గత కొన్నేళ్లుగా తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. ఆ సంస్థకు చైనా అతిపెద్ద మార్కెట్‌గా నిలిచింది. రానున్న 20 ఏళ్లలో ప్రపంచ విమానాల మార్కెట్‌లో 20శాతం వాటా చైనాదే అన్న అంచనాలున్నాయి. ఒక్క 2018లోనే 25శాతం బోయింగ్ విమానాలను బీజింగ్ సంస్థలు కొనుగోలు చేశాయి. కానీ, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా గత కొన్నేళ్లుగా చైనా నుంచి ఎటువంటి కొత్త ఆర్డర్లు బోయింగ్‌కు లభించలేదు.

అమెరికా చైనా వస్తువులపై 145 శాతం సుంకం విధించగా.. డ్రాగన్ కూడా అంతే వేగంగా దూకుడు ప్రదర్శించింది. అగ్రరాజ్యం వస్తువుల పై 125 శాతం సుంకాలు విధించింది. దీంతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరుగుతోన్న ట్రేడ్ వార్ ఎక్కడివరకు వెళ్తుందోనన్న ఆందోళన నెలకొంది. ట్రంప్ టారిఫ్‌లపై చైనా ప్రతిఘటించడంతో అమెరికాలో ఇతర దేశాల వస్తువులతో పోలిస్తే.. చైనా దిగుమతి వస్తువుల రేట్లు చాలా ఎక్కువగా ఉండనున్నాయి. ప్రతిఘటించని దేశాలకు 90 రోజుల విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.

# గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజి తరువాయి

చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు.

''ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు'' అని శ్రీధర్‌బాబు అన్నారు.



స్కూల్ ముందు నిరసన తెలుపుతున్న విద్యార్థులు

# చెట్లు నరకొద్దంటూ గళమెత్తిన మాంటిసోర్సి స్కూల్ చిన్నారులు

**క్లాస్ రూంలో తయారు చేసుకున్న ప్లకార్డులతో నిరసన ప్రదర్శన**
**పర్యావరణాన్ని కాపాడాలంటూ నినాదాలు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
వాళ్లంతా నాలుగు నుంచి ఆరేళ్లలోపు వయసున్న చిన్నారులు. కానీ వారికున్న పర్యావరణ స్పృహ మాత్రం స్ఫూర్తిదాయకం. కంచ గచ్చిబౌలి ప్రాంతంలో చెట్లు కొట్టేయడం వల్ల జరుగుతున్న విధ్వంసం గురించి వాళ్లు కలత చెందారు. టీవీలలో, వార్తాపత్రికలు చూసి విషయం తెలుసుకుని భాద పడ్డారు. మిగిలిన వారిలా కాకుండా పర్యావరణ పరిరక్షణకు

తాము సైతం ఎంతోకొంత ఉద్యమించాలని పిల్లలు భావించారు. వీరి ప్రయత్నానికి ఉపాధ్యాయులు సైతం అండగా నిలిచారు. అనుకున్నదే తడవుగా నినాదాలు సిద్ధం చేసుకుని... క్లాస్ రూంలో ప్లకార్డులు రాసుకొచ్చి... పాఠశాల వెలుపల ఉదయాన్నే శాంతియుత నిరసన ప్రదర్శన చేశారు. నగరంలోని మాదాపూర్ ప్రాంతంలో గల ఆంథియా మాంటిసోర్రి పాఠశాలలో చదువుతున్న సుమారు 3540 మంది పిల్లలు మంగళవారం ఉదయం ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

చెట్లు నరకొద్దంటూ చిన్నారులు చేసిన నినాదాలు స్థానికులను ఆలోచనలో పడవేశాయి. చిన్నారుల నిరసనపై పాఠశాల ప్రిన్సిపాల్ వందనా కటారియా మాట్లాడుతూ పిల్లలు సమాజంలో ఎలాంటి మార్పు తేవాలనుకుంటున్నారో దీని ద్వారా చూస్తున్నామన్నారు. వాళ్లకు చాలా అవగాహన ఉందని, చెట్లు కొట్టేస్తే వచ్చే నష్టాలేంటో వాళ్లకు తెలుసన్నారు. మనకు ఇళ్లు ఉన్నాయి గానీ జంతువులకు లేవని,

ఈ చెట్లే వాటికి ఆవాసమని చిన్నారులు చెబుతున్నారని, చెట్లు తగినంతగా లేకపోతే మనకు ఆక్సిజన్ దక్కదని నేర్చుకున్న పాఠాలను వాళ్లు అమలు చేస్తున్నారన్నారు. తామంతట తామే ఇలా స్లోగన్లు రాసుకుని, కంచ గచ్చిబౌలిలో జరుగుతున్న విధ్వంసంపై తమ స్థాయిలో గళమెత్తుతున్నారని తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయులు సైతం చిన్నారుల పోరాటానికి బాసటగా నిలిచారని అన్నారు.



# రెండవసారి పోలీసు విచారణకు హాజరైన మన్నె క్రిశాంక్

**8గంటల విచారణలో ఒక్క ప్రశ్న అడగలేదు : క్రిశాంక్**
**ప్రధాని మాట్లాడాడు... కేసు పెడతారా...**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి**
: కంచ గచ్చిబౌలి భూముల వీడియోలు, ఫోటోల విషయంలో కేసు నమోదైన బీఆర్ఎస్ నాయకుడు, సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ రెండవ సారి గచ్చిబౌలి పోలీసు విచారణకు హాజరయ్యాడు. ఉదయం 12 గంటలకు విచారణ కు హాజరై రాత్రి 8 గంటలకు బయటకు వచ్చాడు. విచారణ అనంతరం బయటకు వచ్చిన క్రిశాంక్ మాట్లాడుతూ విచారణ పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతుందని అన్నారు. మొదటి సారి విచారణలో కొన్ని ప్రశ్నలు అడిగిన పోలీసులు రెండవసారి విచారణలో 8 గంటల పాటు పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టి ఒక్క ప్రశ్న అడగలేదన్నారు. ఓ విచారణ అధికారి సెలవు మీద ఉండగా, ఒకరు ఢిల్లీకి వెళ్లారని, మరోకరు అందుబాటులో లేరని తెలిసిందన్నారు. ఓ వైపు రాష్ట్రంలో ఎన్నో ముఖ్యమైన సమస్యలు ఉండగా, పోలీసులు విచారణ పేరుతో సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. గ్రూప్ 1లో పక్క పక్కన కూర్చున్న 684 మంది అభ్యర్థులకు సేమ్ మార్కులు వచ్చాయని, ఒకరి తరువాత ఒకరు కూర్చున్న 702 మంది అభ్యర్థులకు ఒకే మార్కులు వచ్చాయని అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారని, వాటిమీద విచారణ చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సైతం చెట్ల నరికివేత మీద మాట్లాడారని, ప్రధాని మీద కేసు నమోదు చేసి, విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. ఈ నెల 18వ తేదీన 3వ సారి విచారణకు రావాలని నోటీసు జారీ చేశారని తెలిపారు. వీకెండ్ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా ఇష్టంలా ఉందని, ఇళ్లు కూల్చాలన్నా, చెట్లు నరుకాలన్నా, విచారణ పేరుతో ఇబ్బందులు పెట్టాలన్నా వీకెండ్ ను ఎంచుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో పనికిమాలిన సన్నాసులు ఉన్నారని మండిపడ్డారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సెల్ ఫోన్లు తీసుకోవడం చట్ట విరుద్ధం అని తెలిసినా ఫోన్లు అడుతున్నారన్నారు. సెలవుల్లో, వీకెండ్ లో విచారణ పేరుచెప్పి ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. 8 గంటల విచారణలో ఒక్క ప్రశ్న అడగలేదని, పై నుంచి క్వశ్చన్ పేపర్ రాలేదనుకుంటా అని అన్నారు. ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. సోషల్ మీడియాలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ఆగదని తేల్చి చెప్పారు.



)గచ్చిబౌలి పోలీసు స్టేషన్ ముందు మాట్లాడుతున్న క్రిశాంక్

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శుభవార్త..

మొదటి పేజి తరువాయి

చెందిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మొదటి విడత చెక్కులను అందజేశారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారుల్లో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాల వాసులు ఉన్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన తెలుగు లక్ష్మి అనే లబ్ధిదారురాలు ఈ పథకం కింద మొట్టమొదటి బిల్లు కింద లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు. మరికొంతమంది అర్హులైన పేదలకు కూడా ఈ కార్యక్రమంలో లక్ష రూపాయల చొప్పున తొలి విడత ఆర్థిక సహాయం అందించారు.

ఈ కబురు;ఈ కార్యక్రమంలో ఒక్కొక్క లబ్ధిదారునికి మొదటి విడతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. రూ.20.19 కోట్లు విడుదల చేసింది. బేస్‌మెంట్ నిర్మించుకున్న 2,019 మంది అకౌంట్లలోకి లక్ష రూపాయల చొప్పు డబ్బును ప్రభుత్వం జమ చేసింది. ఇందులో భాగంగానే.. 12 మందికి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా స్వయంగా చెక్కులు అందించారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కొక్క లబ్ధిదారునికి ప్రభుత్వం మొత్తం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పలు విడతల్లో అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే తొలి విడతగా లక్ష రూపాయలు అందజేసింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటారని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

ఈ కీలకమైన కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పలువురు ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల కల త్వరలోనే నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అయితే.. తొలి దశలో అత్యంత నిరుపేదలు, నిజమైన అర్హులను గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రారంభమైన చెక్కుల పంపిణీ కార్యక్రమం పేద వర్గాల ప్రజల్లో ఆనందాన్ని నింపింది. రానున్న రోజుల్లో మరిన్ని విడతల్లో అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా సహాయం అందించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది

# కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు.. అందుబాటులోకి ప్రత్యేక యాప్

**ఈ కబురు,హైదరాబాద్:**
తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి 26 వరకు సరస్వతీ నది పుష్కరాలు జరగనున్నాయి. పుష్కరాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు తెలిపారు. ఇందుకు సంబంధించిన వెబ్ సైట్, మొబైల్ యాప్, పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. పుష్కరాల వేళ భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పుష్కరాలకు నిత్యం 50 వేల నుంచి లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరంలో 17 అడుగుల ఏకశిల రాతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో టెంట్ సిటీ నిర్మించనున్నట్లు చెప్పారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు కేటాయించిందని మంత్రులు పేర్కొన్నారు. తెలంగాణ సహా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు వస్తారని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజ రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ సంస్థగా పరిగణిస్తాం.. 'హార్వర్డ్'కు ట్రంప్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

ప్రాంగణాల్లో యూదు వ్యతిరేక నిరసనల కట్టడి ఉద్దేశంతో.. హార్వర్డ్ యూనివర్సిటీకి వైట్‌హౌస్ ఇటీవల పలు నిబంధనలు జారీ చేసింది. అయితే, వాటిని వ్యతిరేకిస్తున్నట్లు ఆ విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ అలాన్ గార్బర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హార్వర్డ్‌కు నిధులు స్తంభింపజేయాలని అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. అందులో 2.2 బిలియన్ డాలర్ల గ్రాంట్లతో పాటు 60 మిలియన్ డాలర్ల ఫెడరల్ కాంట్రాక్ట్‌లు ఉన్నాయి. పౌర హక్కులను ఉల్లంఘించారనే నెపంతో ఇప్పటికే కొలంబియా, పెన్సిల్వేనియా సహా కార్నెల్, నార్త్ వెస్ట్రన్ విశ్వవిద్యాలయాలకు అందించే నిధులను ట్రంప్ ప్రభుత్వం స్తంభింపజేసిన సంగతి తెలిసిందే.



మంటల్లో తగలబడుతున్న బైక్



పూర్తిగా కాలిపోయిన వాహనం

# ఐటీ కారిడార్ నడిరోడ్డుపై తగలబడిన బైక్

**ఎండ వేడికి అంటుకున్న మంటలు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
నగరంలో భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. పగటిపూట భగ్గుమంటున్న ఎండలతో నడుస్తున్న వాహనాల్లో మంటలు పుడుతున్నాయి. ఎండవేడితో వాహనాలకు మంటలు అంటుకొని దగ్ధం అవుతున్నాయి. తాజాగా గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలో నడిరోడ్డుపై ఓ బైక్ మంటల్లో కాలిపోయింది. నగరంలోని కూకట్ పల్లిలో నివాసం ఉండే సయిద్(24) అనే యువకుడు గచ్చిబౌలి ఐటీ కారిడార్ పరిధిలోని ఓ సాఫ్టువేర్ సంస్థలో సాఫ్టువేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తన ద్విచక్రవాహనం పల్సర్ ఎన్ఎస్ 200 మీద గచ్చిబౌలి చౌరస్తా నుంచి ట్రిపుల్ ఐటీ చౌరస్తా వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో వినాయక్ నగర్ వద్ద నడిరోడ్డుపై నడుస్తున్న బైక్ లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సయిద్ బైక్ ను అపి అక్కడి నుంచి బయటపడి, ఫైర్ సర్వీస్ కు ఫోన్ చేశాడు. ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను అదుపుచేసినా, అప్పటికే బైక్ మొత్తం తగలబడి పోయింది. ఎండ వేడి కారణంగానే బైక్ కు మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదంలో సయిద్ క్షేమంగా బయటపడడం, ఎటువంటి ప్రాణనష్టం చోటుచేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



లంచం డబ్బుతో పట్టుబడిన విప్పెర్ల శ్రీనివాస్

# ఏసీబీకి చిక్కిన వెస్ట్ జోన్ యూబీడీ డిప్యూటీ డైరెక్టర్

**రూ.70 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**
లంచం తీసుకుంటూ మరో ప్రభుత్వ అధికారి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ గా పనిచేస్తున్న విప్పెర్ల శ్రీనివాస్ 70 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్ 2 డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో మంళగవారం మధ్యాహ్నం 1.30 గంటలకు 20 మంది సిబ్బందితో ఈ దాడులు నిర్వహించారు. శ్రీనివాస్ చార్మినార్ జోన్ ఇంచార్జీగా సైతం వ్యవహరిస్తున్నారు. చార్మినార్ జోనల్ పరిధిలో మొక్కలు నాటిన ఓ కాంట్రాక్టర్ వద్ద నుంచి 70 వేల రూపాయలు తీసుకొని డ్రాలో పెట్టగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మొక్కలు నాటిన పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టరుకు 44 లక్షల బిల్లులు పెండింగ్ లో ఉండగా, బిల్లుల క్లియరెన్స్ కోసం చార్మినార్ జోన్ యూబీడీ ఇంచార్జీగా ఉన్న శ్రీనివాస్ ను సంప్రదించాడు. కాగా బిల్స్ క్లియర్ చేసేందుకు శ్రీనివాస్ 2.20 లక్షలు డిమాండ్ చేయగా, ఇప్పటికే పలు దఫాలుగా 1.50 లక్షలు ఇచ్చాడు. మరో కాంట్రాక్టర్ యూపీఐ ద్వారా 50 వేలు, నగదుగా 50 వేలు, శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని లిఫ్ట్ లో మరో 50 వేలు తీసుకున్నట్లు భాదితుడు ఏసీబీకి పిర్యాదు చేసి చెప్పాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు మిగిలిన 70 వేల లంచం డబ్బు తీసుకుంటుండగా మంగళవారం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అర్బన్ బయో డైవర్సిటీ డైరెక్టర్ సునంద నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని ఏసీబీ అధికారులు తెలిపారు. శేరిలింగంపల్లి యూబీడీ విభాగంలో తనిఖీలు చేయడంతో పాటు సిబ్బందిని ప్రశ్నించారు.



# సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**గతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది.**

**ఈ కబురు,హైదరాబాద్:**
గతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు లో విచారణ జరిగింది. గోపన్‌పల్లిలోని భూ వివాదంలో ఓ వ్యక్తి ఫిర్యాదుతో.. 2016లో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదైంది. ప్రస్తుతం ఆ కేసు రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.



## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

మంగళవారం లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 1,671.65 పాయింట్లు లేదా 2.22 శాతం లాభంతో.. 76,828.91 వద్ద, నిఫ్టీ 513.45 పాయింట్లు లేదా 2.25 శాతం లాభంతో.. 23,342.00 పాయింట్ల వద్ద నిలిచాయి. ఐమ్కో ఎలెకాన్ (ఇండియా), ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, ఫినో పేమెంట్స్ బ్యాంక్, పాండీ ఆక్సైడ్స్ & కెమికల్స్, ఐనాక్స్ గ్రీన్ ఎనర్జీ సర్వీసెస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరాయి. క్వెస్ కార్ప్, రాజ్ టెలివిజన్ నెట్‌వర్క్, ఉమా ఎక్స్‌పోర్ట్స్, స్టార్టెక్ ఫైనాన్స్ లిమిటెడ్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

### 'ఉన్నతాధికారులతో బేరసారాలు'..

## వదలని పోలీసులు..



**భారత సీబీఐ అధికారుల కోరిక మేరకు ప్రముఖ వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీని బెల్జియం పోలీసులు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. రూ.13,500 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసం కేసులో మెహుల్‌పై అభియోగాలున్నాయి. దాంతో అతడిని అప్పగించాలని భారత్ కోరింది. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేసినట్టు తెలిసింది. ఛోక్సీని తర్వలోనే భారత్‌కు అప్పగించే అవకాశం ఉంది. ఛోక్సీ భారత్‌కు రాకుండా ఉండేందుకు గతంలో విశ్వప్రయత్నాలు చేసినట్లు కొన్ని సంస్థలు తెలిపాయి. ఈమేరకు భారత్‌లోని ఉన్నతాధికారులకు లంచాలు కూడా ఇచ్చినట్లు గతంలో ఆరోపణలున్నాయి.**

ఛోక్సీ లంచాల భాగోతంపై ప్రముఖ రిపోర్టర కెన్నెత్ రిజోక్ తన బ్లాగ్ లో గతంలో ఓ ఆర్టికల్‌ను పోస్ట్ చేశారు. ఆ న్యూస్ ఆర్టికల్‌లో అప్పట్లో కరేబియన్ దేశమైన ఆంటిగ్వాలో ఉంటున్న ఛోక్సీ భారత్‌కు రాకుండా ఉండేలా ఉన్నతాధికారులకు లంచాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఇక్కడ (ఆంటిగ్వాలో) అతనిని అదుపులోకి తీసుకొని భారత్‌కు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్న ఇంటర్‌పోల్ ప్రయత్నాలకు స్థానిక అధికారులు అడ్డుపడుతున్నారని చెప్పారు. అంతేకాదు న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా ఆంటిగ్వా ప్రభుత్వ పెద్దలతో పాటు సీనియర్ పోలీస్ అధికారి ఆడోనిస్ హెన్రీ వంటి అధికారులకు లంచాలు ఇవ్వడం ద్వారా తన అప్పగింతను ఆలస్యం చేస్తున్నట్లు తేల్చారు.

**ఆంటిగ్వాలో వ్యాపారం**

భారత్‌లో బ్యాంకుల్ని కొల్లగొట్టిన ఛోక్సీ ఆంటిగ్వాలో పెద్ద ఎత్తున రెస్టారెంట్ వ్యాపారం చేస్తున్నట్లు తెలిపారు. ఆయనకు సొంతమైన జోలీ హార్బర్ రెస్టారెంట్‌లో పోలీసు ఉన్నతాధికారి హెన్రీని పలు మార్లు కలిసినట్లు తన వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఛీక్సీ హెన్రీని కలవడం మాత్రమే కాదని, లంచం ఇచ్చి న్యాయ విచారణ ఆలస్యంగా జరిగేలా మేజిస్ట్రేట్ కాన్లిఫ్ క్లార్క్‌ని సైతం ప్రభావితం చేశారని హైలెట్ చేశారు. క్లార్క్,హెన్రీలు కుట్ర పన్ని ఇంటర్ పోల్ అధికారులకు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారని, అందుకు తగిన సాక్ష్యాధారాలు తన వద్ద ఉన్నాయని గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.

**కిడ్నాప్ డ్రామా.. విఫలం**

అంటిగ్వా నుంచి క్యూబాకు పారిపోవడానికి ఛోక్సీ కిడ్నాప్ డ్రామా ఆడి అందులో విఫలమైనట్లు రిజోక్ ఆ కథనంలో వివరించారు. 2021లో క్యూబా భారత్‌ల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం లేనందున విచారణ నుంచి తప్పించుకునేందుకు క్యూబా పారిపోవాలని ఛోక్సీ భావించాడని నివేదికలో పేర్కొన్నాడు. మే 2021లో స్మగ్లర్ల సాయంతో పారిపోయే ప్రయత్నంలో ఛోక్సీ వారికి చెల్లించాల్సిన మొత్తాన్ని ఇవ్వలేదని, అందుకే వాళ్లు డొమినికాలో వదిలేశారని చెప్పారు.



### డీజిల్‌కు తగ్గిన డిమాండ్..

## ఎందుకంటే..

**పర్యావరణహిత ఇంధనాల వైపు మళ్లే ధోరణి పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది (2024–25) డీజిల్ డిమాండ్ నెమ్మదించింది. డీజిల్ వినియోగం 2 శాతమే పెరిగి 91.4 మిలియన్ టన్నులకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది ఇది ఏకంగా 12.1%. దేశీయంగా వినియోగించే ఇంధనాల్లో డీజిల్ వాటా దాదాపు 40% ఉంటుంది. డీజిల్ వినియోగం నెమ్మదించినప్పటికీ దేశీయంగా రవాణా రంగంలో నాలుగింట మూడొంతుల వాటా ఈ ఇంధనానిదే ఉంటుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మళ్లుతుండటంతో డీజిల్ డిమాండ్‌పై ప్రభావం పడుతోందని వివరించాయి. డీజిల్ వినియోగం తగ్గడానికిగల మరిన్ని కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు.**

**ఆర్థిక మందగమనం**

అంతర్జాతీయ అనిశ్చితులు, ద్రవ్యోల్బణం కారణంగా ఆర్థిక వృద్ధి క్షీణిస్తుండడం డీజిల్ వినియోగ కార్యకలాపాలతో దగ్గరి సంబంధం కలిగి ఉంటుంది. ముఖ్యంగా రవాణా, నిర్మాణం, వ్యవసాయం వంటి రంగాల్లో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఈ విభాగాల్లో వృద్ధి నెమ్మదించడంతో డీజిల్ వినియోగం పడిపోయింది. ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పెరుగుదల పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు ఈవీ పాలసీను తీసుకొస్తున్నాయి. దాంతో చాలా మంది వినియోగదారులు సంప్రదాయ శిలాజ ఇంధనాలతో నడిచే వాహనాల కంటే విద్యుత్‌తో నడిచే వాటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎలక్ట్రిక్ బస్సులు, ఆటో రిక్షాలతో సహా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, బిగ్‌బాస్కెట్ వంటి వంటి క్విక్‌కామర్స్ కంపెనీలు తమ లాజిస్టిక్స్ ఫ్లీట్లను ఎలక్ట్రిక్ వాహనాలకు మారుస్తున్నాయి.

**వినియోగదారుల ప్రాధాన్యతల్లో మార్పు**

డీజిల్ వాహనాలకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన 10 సంవత్సరాల పరిమితితో సహా అనేక భారతీయ నగరాలు డీజిల్ వాహనాలపై కఠినమైన నిబంధనలను అమలు చేస్తున్నాయి. దీంతో వినియోగదారులు పెట్రోల్, సీఎన్‌జీ వాహనాల వైపు మొగ్గుచూపడంతో డీజిల్ అమ్మకాలపై మరింత ప్రభావం పడింది.

**ప్రభుత్వ విధానాలు**

భారత ప్రభుత్వం సీఎన్జీ, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్, ఎలక్ట్రిక్ వాహనాలతో సహా స్వచ్ఛమైన ఇంధన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తోంది. ఎలక్ట్రిక్ మొబిలిటీకి సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తుండడంతో డీజిల్ వాహనాలపై పెద్దగా ఆసక్తి చూపించడంలేదు.

### హైదరాబాద్ కంపెనీతో చేతులు కలిపిన

## అమెరికన్ సంస్థ: వెయ్యికి పైగా జాబ్స్..

**అమెరికాకు చెందిన ఆర్థిక సేవల దిగ్గజం 'సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్', టెక్ సేవల సంస్థ కాగ్నిజెంట్‌తో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుని.. ఇండియాలో తన మొట్టమొదటి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. దీనిద్వారా 1,000 కంటే ఎక్కువ ఉద్యోగాలు లభిస్తాయని చెబుతున్నారు.**

కాగ్నిజెంట్ కొత్త జీసీసీ సెంటర్.. ఎంటర్‌ప్రైజ్ టెక్ సామర్థ్యాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ప్లాట్‌ఫామ్‌లు, డేటా అనలైజ్, ఉత్పత్తి ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. నిజానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా పనిచేస్తుందని కంపెనీ వెల్లడించింది.



హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్.. దాని AIఆధారిత ప్లాట్‌ఫామ్‌లైన న్యూరో, ఫ్లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అంతే కాకుండా క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ,ఇంటెలిజెంట్ ఆటోమేషన్‌లో భవిష్యత్తు అవసరానికి కావలసిన పరిష్కారాలను అందిస్తుంది.

**అమెరికా కంపెనీ.. కాగ్నిజెంట్‌తో కలిసిన సందర్భంగా ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సిటిజన్స్ బ్యాంక్, కాగ్నిజెంట్ చేతులు కలపడంతో, భారతదేశ జీడీపీకి 1 ట్రిలియన్ డాలర్లు అందించే మొదటి రాష్ట్రంగా అవతరించే లక్ష్యానికి తెలంగాణ దగ్గరగా ఉందని అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు.**

### టోల్ కలెక్షన్ విధానంలో సంచలన మార్పు

## 15 రోజుల్లో అమలు!

**టోల్ గేట్స్ వద్ద వాహనదారులు వేచి ఉండాల్సిన సమయాన్ని తగ్గించడానికి.. 2019లో ఫాస్‌టాట్యాగ్ అనే ఒక ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్ తీసుకొచ్చారు. ఇప్పుడు శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ సిస్టమ్ 'గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్' తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.**



జీఎన్ఎస్ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడానికి సన్నాహాలు జరుగుతున్నాయని.. ఇప్పటికే నితిన్ గడ్కరీ పలు సందర్భాల్లో పేర్కొన్నారు. ఈ విధానాన్ని కర్ణాటకలోని బెంగళూరుమైసూర్ నేషనల్ హైవే275, హర్యానాలోని పానిపట్‌హిసార్ నేషనల్ హైవే709 మధ్యలో అమలు చేశారు. దీనికి సంబంధించిన ట్రైల్ కూడా విజయవంతంగా పూర్తయింది. కాగా రాబోయే 15 రోజుల్లో దేశవ్యాప్తంగా కొత్త శాటిలైట్ బేస్డ్ టోల్ కలెక్షన్ విధానాన్ని ప్రవేశపెడతామని గడ్కరీ ప్రకటించారు.

గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ అమలులోకి వచ్చిన తరువాత.. వాహనాలు టోల్ ప్లాజాల దగ్గర ఆగాల్సిన అవసరం లేదు. ఈ విధానం టోల్ వసూళ్ల ప్రక్రియలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ ద్వారా.. రియల్‌టైమ్ లొకేషన్ ట్రాకింగ్ జరుగుతుంది. అంతే కాకుండా వాహనదారుడు ప్రతిరోజూ హైవే మీద 20 కిమీ వరకు టోల్‌ఫ్రీ ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు. అంటే 20 కిమీ ప్రయాణానికి టోల్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నమాట.



**శాటిలైట్ విధానం ద్వారా టోల్ కలెక్షన్**

గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ అమలులోకి వచ్చిన తరువాత టోల్ ఫీజు చెల్లించడానికి ప్రత్యేకంగా.. వాహనాలను ఆపాల్సిన అవసరం లేదు. వాహనం ప్రయాణించిన దూరాన్ని శాటిలైట్ లెక్కగట్టి వ్యాలెట్ నుంచి అమౌంట్ కట్ చేసుకుంటుంది. అయితే దీనికోసం వాహనదారులు రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ చిప్ కలిగిన ఫాస్ట్‌ట్యాగ్‌ను వాహనానికి అతికించాల్సి ఉంటుంది. లేదా ఇతర ఆన్ బోర్డ్ యూనిట్ లేదా ట్రాకింగ్ పరికరాలను అమర్చి.. టోల్ ఫీజు వసూలు చేసే అవకాశం ఉంది.



### వాట్సాప్‌లో కొత్త

## తరహా సైబర్ మోసం

**ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు కొత్త మార్గాన్ని ఎంచుకుంటున్నారు. దాదాపు అందరూ వాడే మేసేజింగ్ యాప్ వాట్సాప్ వేదికగా ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. తాజాగా వాట్సాప్‌లో వచ్చిన సమాచారాన్ని తెలుసుకునేందుకు ఇమేజ్‌పై క్లిక్ చేసిన ఓ వ్యక్తి ఏకంగా రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. స్కామర్లు అనుసరిస్తున్న కొత్త మోసపూరిత పంథా ఏమిటో.. దాని నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకుందాం.**

కొత్త మోసంలో భాగంగా సైబర్ నేరగాళ్లు తెలియని నంబర్ నుంచి మీ వాట్సాప్‌కు ఒక చిత్రాన్ని పంపుతారు. ఇది స్కామ్ చేయడానికి కీలకంగా మారుతుంది. వారు పంపిన మెసేజ్ ఫొటో ఫార్మాట్‌లో ఉంటుంది. తెలియని నంబర్ నుంచి ఫొటో ఏంటా అని క్లిక్ చేయడం చాలా మందికి అలవాటు. సరిగ్గా దీన్నే నేరాలకు ఉపయోగిస్తున్నారు. ఆ ఇమేజ్‌పై క్లిక్ చేసిన వెంటనే మీ బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు, యూపీఐ సమాచారాన్ని యాక్సెస్ చేసేందుకు నేరగాళ్లకు పూర్తి అనుమతులు ఇచ్చినట్లు అవుతుంది. అందుకు అనుగుణంగా ఇమేజ్ క్లిక్ చేసిన వెంటనే మీకు తెలియకుండానే మీ ఫోన్‌ను కంట్రోల్ చేసేలా రూపొందించిన మాల్వేర్ అందులో ప్రవేశిస్తుంది.

**ఇమేజ్ స్టెగానోగ్రఫీ**

ఇమేజ్ స్టెగానోగ్రఫీ అని పిలువబడే ఈ సాంకేతికతను ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నారు. ఇందులో నేరాలకు అవసరమయ్యే డేటాను రహస్యంగా ఇమేజ్ లోపల ఉంచుతారు. మీరు ఇమేజ్ క్లిక్ చేసిన వెంటనే మీకు తెలియకుండానే ఓటీపీ, పాస్‌వర్డ్‌లు.. వంటి సున్నితమైన సమాచారం అంతా స్కామర్ల చేతుల్లోకి వెళుతుంది. మాల్వేర్ పనిచేయడానికి ఇమేజ్ ఓపెన్ చేస్తే చాలు మీ యాప్స్, ప్రైవేట్ డేటాను యాక్సెస్ చేస్తుంది. దాంతో మోసాలకు పాల్పడుతున్నారు.

**వ్యక్తిని గుర్తించేందుకు సాయం చేయాలంటూ**

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఓ వ్యక్తి ఇలా రూ.2 లక్షలు పోగొట్టుకున్నాడు. వాట్సాప్‌లో ఇమేజ్ షేర్ చేసి ఫొటోలో ఉన్న వ్యక్తిని గుర్తించేందుకు సాయం చేయాలంటూ కొత్త నంబర్ నుంచి మెసేజ్ వచ్చింది. ఒకే నంబర్ నుంచి పలుమార్లు కాల్స్, మెసేజ్‌లు రావడంతో చివరకు ఆ ఫొటోపై ఆ వ్యక్తి క్లిక్ చేశాడు. ఆ సమయంలో ఫోన్‌ను హ్యాక్ చేసి స్కామర్లు బ్యాంక్ వివరాలు తెలుసుకొని ఖాతా నుంచి డబ్బులు డ్రా చేశారు.

**సురక్షితంగా ఉండడం ఎలా..**

- తెలియని నంబర్ల నుంచి వచ్చిన ఇమేజ్‌లు, వీడియోలు డౌన్‌లోడ్ చేయవద్దు. లింక్‌లపై కూడా అసలు క్లిక్ చేయవద్దు.
- మీ వాట్సాప్ సెట్టింగ్స్‌లోకి వెళ్లి మీడియా ఆప్షన్స్‌లో ఆటో డౌన్‌లోడ్‌ను ఆఫ్ చేసుకోండి. దాంతో మీకు తెలిసిన వారు పంపించిన ఫొటోలు, లింకులు మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- మీ ఫోన్ సాఫ్ట్‌వేర్, యాంటీవైరస్‌ను నిత్యం అప్‌డేట్ చేసుకోవాలి. ఏదైనా ఓఎస్, యాప్ వర్షన్ మార్పులుంటే వెంటనే అప్‌డేట్ అవుతాయి.
- అనుమానాస్పద నంబర్లను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలి.
- ఈ విషయం తెలుసుకున్న వెంటనే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తక్కువ సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారిని హెచ్చరించడం మరిచిపోకండి.
- మీరు మోసపోయారని అనుమానించినట్లయితే వెంటనే cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి.

### ఎస్‌బీఐ వడ్డీ

## రేట్లూ తగ్గాయ్



**రెపో, ఈబీఎల్ఎల్**
**రుణ రేట్లు 0.25 శాతం తగ్గింపు**
**డిపాజిట్లపై 0.1–0.25 శాతం కోత**

**న్యూఢిల్లీ:** ఎస్‌బీఐ డిపాజిట్లు, రుణ రేట్లను తగ్గిస్తూ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ నిర్ణయంతో డిపాజిట్లపై రాబడి తగ్గనుండగా.. రుణ గ్రహీతలకు వెసులుబాటు లభించనుంది. రెపో అనుసంధానిత లెండింగ్ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్)ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో 8.25 శాతానికి దిగొచ్చింది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ ఆధారిత రుణ రేటు (ఈబీఎల్ఆర్)ను సైతం 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 8.65 శాతం చేసింది.

ఏప్రిల్ 15 నుంచి ఈ రేట్లు అమల్లోకి రానున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. ఆర్‌బీఐ గత వారం రెపో రేటును పావు శాతం తగ్గించడం తెలిసిందే. దీంతో ఈ మేరకు ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు ఎస్‌బీఐ బదిలీ చేయడం గమనార్హం. అదే సమయంలో వివిధ కాల వ్యవధి కలిగిన డిపాజిట్లపైనా 10-25 బేసిస్ పాయింట్లు (0.1-0.25 శాతం) మేర వడ్డీ రేట్లను ఎస్‌బీఐ తగ్గించింది. ఇవి కూడా ఈ నెల 15 నుంచే అమల్లోకి రానున్నాయి.

- రూ.3 కోట్ల వరకు ఎఫ్‌డీలపై 1-2 ఏళ్ల కాల వ్యవధికి ఇక మీదట వడ్డీ రేటు 6.70 శాతంగా ఉంటుంది. 10 బేసిస్ పాయింట్లు తగ్గింది.
- 2 ఏళ్ల నుంచి మూడేళ్లలోపు డిపాజిట్లపై 7 శాతం రేటు కాస్తా 6.90 శాతానికి దిగొచ్చింది.
- రూ.3 కోట్లకు మించిన 180-210 రోజుల కాలవ్యవధి డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్లు తగ్గి 6.40 శాతానికి పరిమితం అయింది. అదే 211 రోజుల నుంచి ఏడాదిలోపు డిపాజిట్లపై 25 బేసి స్ పాయింట్లు తగ్గడంతో 6.50 శాతంగా ఉంది.
- ఎస్‌బీఐ గ్రీన్ టర్మ్ డిపాజిట్లపైనా 10 బేసిస్ పాయింట్ల వరకు రేటు తగ్గింది.
- 444 రోజుల డిపాజిట్‌పై 7.05 శాతం రేటు అమలు కానుంది.
- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సైతం సేవింగ్స్ డిపాజిట్ల రేటును 0.25 శాతం తగ్గించి 2.75 శాతం చేయడం గమనార్హం. రూ.50 లక్షలకు మించిన మొత్తంపై రేటు 3.5 శాతం నుంచి 3.25 శాతానికి దిగొచ్చింది.

## వెకేషన్ నుంచి తిరిగొచ్చిన మహేశ్‌బాబు..




మహేశ్‌బాబు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ పనులు స్పీడ్‌గానే జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ మూవీ నుంచి రెండు షెడ్యూల్స్ కూడా పూర్తి అయ్యాయి. అయితే, షూటింగ్ పనులకు కాస్త గ్యాప్ రావడంతో ఎప్పటి మాదిరిగానే తన ఫ్యామిలీతో ఇటలీ టూర్‌కి మహేశ్ వెళ్లారు. ఇప్పుడు ఆయన అక్కడి నుంచి ఇండియాకు తిరిగొచ్చారు. తాజాగా శంశాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మహేశ్‌బాబు దిగగానే ఫ్యాన్స్ ఫోటోల కోసం ఎగబడ్డారు. దీంతో విమానాశ్రయంలో అభిమానులతో కలిసి సెల్ఫీలు దిగారు.

ఇటలీలోని టస్కనీ ప్రాంతంలో ఉండే హిస్టారికల్ ప్రదేశాలను ఆయన సందర్శించారు. సితార, నమత్ర చిల్ అవుతున్న ఫోటోలను అభిమానులతో పంచుకున్నారు. ఏడాదిలో కనీసం రెండు లేదా మూడు ఫారెన్ ట్రిప్స్ మహేశ్‌బాబు వేస్తారని తెలిసిందే. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందు జక్కన్న లాక్కున్న పాస్‌పోర్ట్‌ను చూపుతూ మహేశ్ వెళ్లిన వీడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఆయన ఇటలీ నుంచి హైదరాబాద్ తిరిగి రావడంతో ఫోటోల కోసం ఫ్యాన్స్ ఎగబడటం జరిగింది. అందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

దర్శకుడు రాజమౌళి కూడా కొద్దిరోజుల క్రితం జపాన్ వెళ్లిన విషయం తెలిసిందే.. 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ ప్రచారం కోసం తన కుటుంబంతో పాటు వెళ్లారు. మరో రెండురోజుల్లో ఆయన కూడా ఇండియాకు తిరిగిరావచ్చు. SSMB29 షూటింగ్ పనులు మళ్లీ షురూ కాబోతున్నాయి.

## మదరాసి డేట్ ఫిక్స్?




శివ కార్తికేయన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మదరాసి'. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్స్ . శ్రీ లక్ష్మి మూవీస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు 5న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో శివ కార్తికేయన్ ఇంటెన్స్ లుక్ ఆకట్టుకుంటోంది.

"హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న చిత్రం 'మదరాసి'. ఈ మూవీలో సరికొత్త ఎగ్జయిటింగ్ యాక్షన్ ప్యాక్డ్ కథను చూపించబోతున్నారు మురుగదాస్" అని యూనిట్ పేర్కొంది. విద్యుత్ జమాల్, బిజు మీనన్, షబ్బీర్, విక్రాంత్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్ రవిచందర్, కెమేరా: సుదీప్ ఎలామోన్.



## తమిళ భాష కోసం
### ఏఆర్.రెహ్మాన్ సరికొత్త ప్రయత్నం

ప్రయోగాలకు ప్రసిద్ధి గాంచిన సంగీత దర్శకుడు ఏఆర్.రెహ్మాన్. 1992లో రోజా చిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అయిన ఈయన తొలి చిత్రంతోనే విజయాన్ని అందుకున్నారు. ఆ తరువాత తమిళం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రాలకు సంగీతాన్ని అందిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పేరు గడించారు. స్లమ్ డాగ్ మిలీనియం చిత్రానికి గాను ఆస్కార్ అవార్డును గెలుచుకున్న ఈయనకు తమిళ భాషపై అమితమైన ప్రేమ. ఇంతకు ముందే సెంమ్మొళియన్ తమిళ్ మొళి పేరుతో ఆల్బమ్‌ను రూపొందించి ఖ్యాతి గడించారు.

తాజాగా మరో ప్రయోగానికి సిద్ధం అయ్యారు. తమిళ భాష కోసం ఒక స్మారక చిహ్నాన్ని రూపొందించడానికి శ్రీకారం చుట్టారు. దీనికి ఏఆర్‌ఆర్ ఇమ్మర్‌సీవ్ ఎంటర్‌టెయిన్‌మెంట్ టీమ్ ముమ్మరంగా పని చేస్తున్నట్లు, డిజిటల్ రూపంలో ఉన్న ఈ తమిళ్ భాషా స్మారక చిహ్నాన్ని త్వరలోనే నిర్మించనున్నట్లు ఏఆర్.రెహ్మాన్ తన ఇన్‌స్టాగామ్‌లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది.



## సుందర్ సీ సినిమాలో గ్లామర్‌తో దుమ్మురేపిన 'కేథరిన్ థ్రెసా' వీడియో సాంగ్



సినిమా ఏదైనా సరే స్పెషల్ సాంగ్స్ ప్రాముఖ్యత ఎక్కువగానే ఉంటుంది. ఈ తరహ పాటలకు ప్రేక్షకులకు ముఖ్యంగా యువతలో మంచి ఆదరణ లభించడమే ఇందుకు కారణం. కాగా కోలీవుడ్‌లో దర్శకుడు సుందర్.సీ చిత్రాల్లో ఐటమ్ సాంగ్ తప్పనిసరిగా ఉంటుందని అభిమానులు ఎక్స్‌పెక్ట్ చేస్తారు. అదే విధంగా ఆయన ఈ తరహా పాటల్లో గ్లామర్ మోతాదును కాస్త పెంచుతారు. ఇటీవల ఈయన స్వీయ దర్శకత్వంలో కథానాయకుడిగా నటించిన అరణ్మణై 4 చిత్రంలో నటి తమన్నా, రాశీఖన్నాలతో అచ్చచ్చో అనే పాటకు వారి గ్లామర్‌ను బాగా వాడుకున్నారు. ఆ చిత్రం ప్రమోషన్‌కు ఆ పాట బాగా ఉపయోగపడింది కూడా.

తాజాగా ఈ దర్శకుడు మరో హాస్య నటుడు వడివేలుతో కలిసి నటిస్తున్న చిత్రం గ్యాంగర్స్. వీరిది హిట్ కాంబినేషన్ అన్నది గమనార్హం. ఇంతకు ముందు వీరిద్దరూ కలిసి నటించిన పలు చిత్రాలు మంచి విజయాన్ని సాధించాయి. అయితే సుందర్.సీ, వడివేలుల మధ్య మనస్పర్థలు కారణంగా కలిసి నటించి చాలా కాలం అయ్యింది. అలాంటిది 15 ఏళ్ల తరువాత వీరిద్దరూ కలిసి నటించిన చిత్రం గ్యాంగర్స్. వినోదభరిత కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ నెల 24వ తేదీన తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. కాగా ఇందులో వడివేలు సింగారన్ అనే పాత్రలో నటించారు. అదే విధంగా సుందర్.సీ తన భాణిలో ఈ చిత్రంలోనూ ఒక ప్రత్యేక పాటను పొందుపరిచారు. ఈ పాటలో నటి కేథరిన్ థ్రెసాను ఆ పాటలో నటింపజేశారు.


కోలీవుడ్‌లో మెడ్రాస్ చిత్రంతో కథానాయకిగా పరిచయం అయిన ఈ బ్యూటీ ఆ తరువాత కొన్ని చిత్రాల్లో నటించారు. కొన్ని తెలుగు చిత్రాల్లోనూ నటించారు. అయితే కారణాలేమైనా ఈమె కోలీవుడ్‌లో నటించి చాలా కాలమే అయ్యింది. అలాంటిది చాలా గ్యాప్ తరువాత గ్యాంగర్స్ చిత్రంలో ఐటమ్ సాంగ్‌తో సందడి చేశారు. ఈ పాటను చిత్ర వర్గాలు ఇటీవల విడుదల చేయగా కుర్రకారు నుంచి విశేష ఆదరణను

## కళ్లు ఎర్రగా.. కారణం చెప్పిన రష్మిక

**రష్మిక ఇప్పుడు పాన్ ఇండియా హీరోయిన్. తెలుగుతో పాటు హిందీలోనూ వరస సినిమాలు చేస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బ్లాక్ బస్టర్ కొట్టింది. కానీ రీసెంట్ గా 'సికిందర్'తో డిజాస్టర్ అందుకుంది. ప్రస్తుతం 'థామా' అనే హిందీ సినిమా షూటింగ్ లో పాల్గొంటున్న ఈ బ్యూటీ క్యూట్ వీడియో పోస్ట్ చేసింది.**

గత కొన్నిరోజులుగా నైట్ షూట్స్ లో పాల్గొంటున్న రష్మిక.. ఇప్పుడు దాని గురించి చెప్పింది. రోజూ ఇలా రాత్రుళ్లు చిత్రీకరణ వల్ల కళ్లన్నీ ఎర్రగా మారాయని చూపించింది. ఈ వీడియో ఊరికే చేశానని, అందరికీ గుడ్ మార్నింగ్ అని చెప్పుకొచ్చింది. పాజిటివ్ వైబ్ క్రియేట్ చేసేందుకు ఇలా చేశానని క్లారిటీ ఇచ్చింది.

కొన్నిరోజుల క్రితం ఒమన్ దేశంలో రష్మిక తన పుట్టినరోజుని సెలబ్రేట్ చేసుకుంది. అయితే విజయ్ దేవరకొండ కూడా రష్మికతో పాటు అక్కడికి వెళ్లాడని, వీరిద్దరూ వేర్వేరుగా పోస్ట్ చేసిన ఫొటోలు చూస్తుంటే అర్థమవుతుందని పలువురు నెటిజన్లు కామెంట్స్ కూడా చేశారు. మరి వీళ్లిద్దరూ గుడ్ న్యూస్ ఎప్పుడు చెబుతారో ఏంటో?




# వినోద్ కాంబ్లీకి సునీల్ గావస్కర్ సాయం

**కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతున్న వినోద్ కాంబ్లీకి 'ఛాంప్స్' ఫౌండేషన్ ద్వారా ప్రతినెలా రూ.30 వేలు అందనున్నాయి**

పలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ కి సునీల్ గావస్కర్ ఆపన్న హస్తం అందించాడు. యూరినరీ ఇన్‌ఫెక్షన్, ఇతర ఇబ్బందులతో వినోద్ కాంబ్లీ గత సంవత్సరం డిసెంబర్‌లో ఆసుపత్రి పాలయ్యాడు. అతడు కొంతకాలంగా చాలా సమస్యలతో అవస్థలు పడుతున్నాడు. 2013లో అతడికి రెండుసార్లు గుండె శస్త్రచికిత్సలూ జరిగాయి. అప్పుడు సచిన్ ఆర్థికసాయం అందించాడు.

ప్రస్తుతం పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వినోద్ కాంబ్లీకి 1983 వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ సభ్యులు సాయం అందిస్తారని సునీల్ గావస్కర్ మాట ఇచ్చాడు. ప్రస్తుతం అతడు తన మాట నిలుపుకొన్నాడు. గావస్కర్ 'ఛాంప్స్' ఫౌండేషన్ తరఫున కాంబ్లీకి సహాయం అందిస్తున్నాడు. వినోద్‌కాంబ్లీకి జీవితాంతం నెలకు 30,000 చొప్పున సాయం లభించనుంది.

ఈ సంవత్సరం జనవరిలో.. కాంబ్లీ, సునీల్ గావస్కర్‌ను వాంఖడే స్టేడియం 50వ వార్షికోత్సవం సందర్భంగా కలిశాడు. అప్పుడు వినోద్ నడవడానికీ ఇబ్బందిపడ్డాడు. అలాంటి పరిస్థితిలోనూ అతడు సునీల్ గావస్కర్ కాళ్లకు నమస్కరించే ప్రయత్నం చేశాడు. ఈ సంఘటన తర్వాత గావస్కర్ వినోద్ కాంబ్లీకి వైద్యం అందిస్తున్న ఇద్దరు డాక్టర్లను కలిసి మాట్లాడాడు. వెంటనే కాంబ్లీ వైద్యానికి సాయం చేయాలని 'ఛాంప్స్' ఫౌండేషన్‌కు దిశానిర్దేశం చేశారు



# కోల్‌కతా నైట్ రైడర్స్‌పై పంజాబ్ విజయం

**ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో అనూహ్య విజయం సాధించింది.**

**చండీగఢ్:** ఐపీఎల్ 2025లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 16 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. ఈ స్వల్ప లక్ష్యఛేదనలో కోల్‌కతా ఘోరంగా తడబడి 15.1 ఓవర్లలో 95 పరుగులకే ఆలౌటైంది. కేకేఆర్ బ్యాటర్లలో అంగ్‌క్రిష్ రఘువంశీ (37) టాప్ స్కోరర్. రహనె (17), ఆండ్రీ రస్సెల్ (17) పరుగులు చేశారు. సునాయసంగా విజయం సాధించేలా కనిపించిన కోల్‌కతాను యుజ్వేంద్ర చాహల్ (4/28) దెబ్బకొట్టాడు. మార్కో యాన్సెన్ (3/17) కూడా బంతితో మెరిశాడు. మ్యాక్స్‌వెల్, అర్ష్‌దీప్, బార్ట్‌లెట్ తలో వికెట్ పడగొట్టారు.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ అయింది. ప్రభ్‌సిమ్రన్ సింగ్ (30), ప్రియాంశ్ (22) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణా 3, వరుణ్ చక్రవర్తి 2, సునీల్ నరైన్ 2, అన్రిచ్ నోకియా, వైభవ్ చెరో వికెట్ తీశారు.




# హంపి గేమ్ 'డ్రా'...
# హారిక పరాజయం

**పుణే: 'ఫిడే' మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో తొలి రోజు నలుగురు భారత క్రీడాకారిణులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. గ్రాండ్‌మాస్టర్లు కోనేరు హంపి, వైశాలి రమేశ్‌బాబు తమ తొలి గేమ్‌లను 'డ్రా' చేసుకోగా... ద్రోణవల్లి హారిక పరాజయం చవిచూసింది. ప్రపంచ జూనియర్ చాంపియన్ దివ్య దేశ్‌ముఖ్ విజయంతో శుభారంభం చేసింది. సోమవారం జరిగిన తొలి రౌండ్ గేముల్లో భారత్‌కే చెందిన గ్రాండ్‌మాస్టర్ వైశాలితో నల్లపావులతో ఆడిన ప్రపంచ ర్యాపిడ్ చాంపియన్ హంపి 53 ఎత్తుల్లో 'డ్రా' చేసుకుంది.**

చైనా గ్రాండ్‌మాస్టర్ జు జినెర్ 53 ఎత్తుల్లో హారికపై గెలుపొందింది. నుర్గుల్ సలీమోవా (బల్గేరియా)తో జరిగిన గేమ్‌లో నల్లపావులతో పోటీపడ్డ దివ్య దేశ్‌ముఖ్ 53 ఎత్తుల్లో నెగ్గడం విశేషం. భారత ప్లేయర్ల గేమ్‌లన్నీ 53 ఎత్తుల్లోనే ముగియడం గమనార్హం. ఇతర తొలి రౌండ్ గేముల్లో బత్కుయాగ్ మున్‌గున్‌తుల్ 85 ఎత్తుల్లో మెలియా సలోమీ (జార్జియా)పై, పొలీనా షువలోవా (రష్యా) 57 ఎత్తుల్లో అలీనా కష్లిన్‌స్కాయా (పోలాండ్)పై గెలుపొందారు. మొత్తం 10 మంది ప్లేయర్ల మధ్య తొమ్మిది రౌండ్లపాటు ఈ టోర్నీ జరగనుంది.

# అంతా పంతే చేశాడు!

**సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్‌కు మధ్య జరిగిన మ్యాచ్‌లో ధోనీ సేన విజయం సాధించింది. ఉత్కంఠగా జరిగిన ఈ పోరులో కెప్టెన్‌గా అనుభవ లేమితో రిషభ్ పంత్ తీసుకున్న ఓ నిర్ణయం బెడసికొట్టింది. చెన్నై చేతిలో లఖ్‌నవూ పరాజయం పాలయ్యేలా చేసింది.**




లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ , చెన్నై సూపర్ కింగ్స్‌కు మధ్య సోమవారం జరిగిన ఉత్కంఠ పోరులో ధోనీ సేన విజయం సాధించింది. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో కెప్టెన్‌గా అనుభవలేమితో బౌలర్ల ఎంపికలో రిషభ్ పంత్ తీసుకున్న ఓ నిర్ణయం బెడిసి కొట్టింది. చెన్నై చేతిలో లఖ్‌నవూ పరాజయం పాలయ్యేలా చేసింది. చక్కగా బౌలింగ్ చేస్తున్న రవి బిష్ణోయ్‌కు ఆఖరి ఓవర్లలో బంతి ఇవ్వకుండా పంత్ పేసర్ల వైపు మొగ్గు చూపాడు. ఈ వ్యూహాత్మక తప్పిదమే లఖ్‌నవూ పరాజయానికి కారణమైందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. చెన్నై విజయానికి చివరి నాలుగు ఓవర్లలో 44 పరుగులు అవసరమైన వేళ క్రీజులో ఎంఎస్ ధోనీ, శివమ్ దూబే ఉన్నారు. ఈ సమయంలో కెప్టెన్‌గా రిషభ్‌పంత్ తీసుకున్న నిర్ణయాల్లో ఒత్తిడి, అనుభవలేమి స్పష్టంగా కనిపించింది. అప్పుడు అవేశ్ ఖాన్ , శార్దూల్ ఠాకూర్‌తో బౌలింగ్ వేయించాడు.

కానీ అప్పటివరకు మూడు ఓవర్లు వేసి కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు నేలకూల్చిన రవి బిష్ణోయ్ చేతికి బంతిని కూడా ఇవ్వలేదు. ఇంతకు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో చెన్నై సూపర్‌కింగ్స్‌కు జరిగిన మ్యాచ్‌లో ధోనీని కేవలం 1 పరుగుకే సునీల్ నరైన్ తన అద్భుతమైన బంతితో ఎల్‌బీడబ్ల్యూ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఈ మధ్య ధోనీ పేస్‌ను ఆడుతున్నంత అలవోకగా స్పిన్‌ను ఎదుర్కోలేకపోతున్నాడు. పంత్ కనీసం ఈ విషయాన్నీ గుర్తించకుండా ఆఖర్లో పేస్ వైపే మొగ్గు చూపాడు. బంతిని రవి బిష్ణోయ్‌కు ఇచ్చిఉంటే మాత్రం ఏదైనా మ్యాజిక్ జరిగి ఉండేదేమో! చక్కటి రిథమ్‌లో బంతులు సంధించిన ఈ లెగ్ స్పిన్నర్‌తో పూర్తి కోటా ఓవర్లు వేయించకపోవడం నిజంగా పంత్ చేసిన పెద్ద తప్పిదమే అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో రవి బిష్ణోయ్ మాట్లాడాడు. 'డెత్ ఓవర్లలో నేను బౌలింగ్ చేస్తాను అని పంత్‌ను అడగలేదు. కానీ కెప్టెన్ నన్ను గమనించి బంతిని నాకు అందించాలనే ఆశతో మధ్యలో రెండుసార్లు పిచ్ వైపు వెళ్లాను. కానీ అది జరగలేదు. పంత్ వేరే ప్రణాళికలతో ఉన్నాడేమో అని అనుకున్నాను. ఇక మహీభాయ్ గురించి ప్రత్యేకంగా చెప్పేది ఏముంది?బంతి అతని రాడార్‌లో ఉంటే, అందులోనూ తనకు కలిసివచ్చిన రోజున అతడు ఆకాశమే హద్దుగా చెలరేగుతాడు' అని రవి బిష్ణోయ్ అన్నాడు.

# కోహ్లి ఎందుకలా చేశాడో..
# ఆందోళనకు గురైన అభిమానులు

**సూపర్‌స్టార్ కోహ్లి ఆదివారం అర్ధశతకంతో రాజస్థాన్‌పై బెంగళూరు విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. కానీ విజయానికి చేరువలో కోహ్లి తన హృదయ స్పందన చూడమని సంజు శాంసన్ (రాజస్థాన్)ను కోరడం అభిమానులను ఆందోళనకు గురి చేసింది.**



జైపుర్: సూపర్‌స్టార్ కోహ్లి ఆదివారం అర్ధశతకంతో రాజస్థాన్‌పై బెంగళూరు విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. కానీ విజయానికి చేరువలో కోహ్లి తన హృదయ స్పందన చూడమని సంజు శాంసన్ (రాజస్థాన్)ను కోరడం అభిమానులను ఆందోళనకు గురి చేసింది. 15వ ఓవర్లో హసరంగ బౌలింగ్‌లో సిక్స్‌తో కోహ్లి అర్ధశతకం పూర్తి చేశాడు. తర్వాతి బంతికి పడిక్కల్‌తో కలిసి వేగంగా రెండు పరుగులు తీశాడు. కాస్త ఇబ్బంది పడ్డట్లు కనిపించాడు. ఏదో తేడాగా ఉందని భావించిన కోహ్లి.. వికెట్‌కీపర్ సంజు దగ్గరకు వెళ్లి తన హృదయ స్పందన చూడమని కోరాడు. సంజు బాగానే ఉందని చెప్పడంతో బ్యాటింగ్ కొనసాగించాడు.

**విచిత్ర బహుమతి**

కరాచి: ఇంగ్లాండ్ ఆటగాడు విన్స్ ఐఎస్ఎల్‌లో కరాచి కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ముల్తాన్ సుల్తాన్స్‌తో పోరులో మ్యాచ్ విన్నింగ్ సెంచరీ (43 బంతుల్లో 101) చేసినందుకు 'రిలయబుల్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా విచిత్రమైన బహుమతిని అందుకున్నాడు. అదనపు బహుమతి కింద తన జట్టు తనకు హెయిర్ డ్రైయర్ ఇవ్వడంతో విన్స్‌కు నవ్వు ఆగలేదు. సహచర ఆటగాళ్లూ నవ్వుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఎన్నో జోకులు పేలాయి. 'ఇక తర్వాత ఇచ్చేది షేవింగ్ జెల్, షాంపూనే' అని ఒకరు పేర్కొన్నారు.

**కార్ల్‌సన్‌కు టైటిల్**

పారిస్: ఫ్రీస్టైల్ గ్రాండ్‌స్లామ్ చెస్ రెండో అంచె టోర్నీలో నార్వే స్టార్ మాగ్నస్ కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో అతడు 1.50.5తో హికరు నకమురా (అమెరికా)ను ఓడించాడు. తొలి గేమ్‌లో నకమురను ఓడించిన కార్ల్‌సన్.. రెండో గేమ్‌ను డ్రా చేసుకుని విజేతగా నిలిచాడు. ఫాబియానో కరువానా (అమెరికా) మూడో స్థానంలో నిలిచాడు. మరోవైపు భారత కుర్రాడు అర్జున్ ఇరిగేశి అయిదో స్థానాన్ని సాధించాడు. 56 స్థానాల వర్గీకరణ పోరులో అతడు 1.50.5తో మాక్సిమ్ లాగ్రెవ్ (ఫ్రాన్స్)ను ఓడించాడు.

# బంగ్లాదేశ్‌లో టీమిండియా పర్యటన ఖరారు..
# షెడ్యూల్ విడుదల

**ఈ ఏడాది ఆగస్ట్‌లో భారత్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ ఇవాళ (ఏప్రిల్ 15) ప్రకటించింది. ఈ పర్యటనలో టీమిండియా మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. రెండు వేదికల్లో ఈ మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఆగస్ట్ 17న వన్డే సిరీస్.. 26న టీ20 సిరీస్ మొదలవుతాయి.**



**వన్డే సిరీస్ షెడ్యూల్..**
తొలి వన్డే - ఆదివారం, ఆగస్టు 17, మిర్పూర్
రెండో వన్డే - బుధవారం, ఆగస్టు 20, మిర్పూర్
మూడో వన్డే - శనివారం, ఆగస్టు 23, చట్టోగ్రామ్

**టీ20 సిరీస్ షెడ్యూల్..**
తొలి T20I - మంగళవారం, ఆగస్టు 26, చట్టోగ్రామ్‌ల
రెండో T20I - శుక్రవారం, ఆగస్టు 29, మిర్పూర్‌ల
మూడు T20I - ఆదివారం, ఆగస్టు 31, మిర్పూర్

కాగా, భారత క్రికెటర్లంతా ప్రస్తుతం ఐపీఎల్ 2025తో బిజీగా ఉన్నారు. ఈ ఏడాది క్యాష్ రిచ్ లీగ్ మే 25న ముగుస్తుంది. అనంతరం భారత్ జూన్‌లో ఇంగ్లండ్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది.

**ఇంగ్లండ్‌లో భారత పర్యటన షెడ్యూల్..**
తొలి టెస్ట్ జూన్ 2024
రెండో టెస్ట్ జులై 26
మూడో టెస్ట్ జులై 1014
నాలుగో టెస్ట్ జులై 2327
ఐదో టెస్ట్ జులై 31ఆగస్ట్ 3

**ఈ సిరీస్ తర్వాతే భారత్ బంగ్లాదేశ్ పర్యటనకు బయల్దేరుతుంది.**
అనంతరం భారత జట్టు సెప్టెంబర్ నెలంతా ఖాళీగా ఉండి అక్టోబర్ 2 నుంచి స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది.

**వెస్టిండీస్ సిరీస్ షెడ్యూల్..**
తొలి టెస్ట్ అక్టోబర్ 26 (అహ్మదాబాద్)
రెండో టెస్ట్ అక్టోబర్ 1014 (కోల్‌కతా)
ఈ సిరీస్ తర్వాత భారత్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్తుంది. ఈ పర్యటనలో భారత్ 3 వన్డేలు, 5 టీ20లు జరుగనున్నాయి.

**ఆస్ట్రేలియాలో భారత్ పర్యటన షెడ్యూల్..**
అక్టోబర్ 19 తొలి వన్డే (డే అండ్ నైట్) పెర్త్
అక్టోబర్ 23 రెండో వన్డే (డే అండ్ నైట్) అడిలైడ్
అక్టోబర్ 25 మూడో వన్డే (డే అండ్ నైట్) సిడ్నీ

**అక్టోబర్ 29- తొలి టీ20- కాన్‌బెర్రా**
అక్టోబర్ 31 రెండో టీ20 మెల్‌బోర్న్
నవంబర్ 2 మూడో టీ20 హోబర్ట్
నవంబర్ 6 నాలుగో టీ20 గోల్డ్ కోస్ట్
నవంబర్ 8 ఐదో టీ20 బ్రిస్బేన్
ఆస్ట్రేలియా పర్యటన తర్వాత భారత్ స్వదేశంలో సౌతాఫ్రికాతో మల్టీ ఫార్మాట్ సిరీస్ ఆడుతుంది. ఈ పర్యటనలో సౌతాఫ్రికా రెండు టెస్ట్‌లు.. మూడు వన్డేలు.. ఐదు టీ20లు ఆడనుంది.

**భారత్‌లో సౌతాఫ్రికా పర్యటన షెడ్యూల్..**
తొలి టెస్ట్ నవంబర్ 1418 (న్యూఢిల్లీ)
రెండో టెస్ట్ నవంబర్ 2226 (గౌహతి)
తొలి వన్డే నవంబర్ 30 (రాంచీ)
రెండో వన్డే డిసెంబర్ 3 (రాయ్‌పూర్)
మూడో వన్డే డిసెంబర్ 6 (వైజాగ్)
తొలి టీ20 డిసెంబర్ 9 (కటక్)
రెండో టీ20 డిసెంబర్ 11 (ఛండీఘఢ్)
మూడో టీ20 డిసెంబర్ 14 (ధర్మశాల)
నాలుగో టీ20 డిసెంబర్ 17 (లక్నో)
ఐదో టీ20 డిసెంబర్ 19 (అహ్మదాబాద్)